

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 2-10-2026 | సంపుటి - 31 | సంచిక - 130 | రూ : 4 | పేజీలు: 8

కరవును ఎదుర్కొనేందుకు సిద్ధం

ఎల్‌నినోతో తీవ్ర వర్షా భావ పరిస్థితులు



- తక్షణ ఉపశమన చర్యలపై క్యాబినెట్ సబ్‌కమిటీ భేటీ
- త్వరలోనే అఖిలపక్ష సమావేశం
- రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి
- ఉద్యోగులకు రెండు డీఏల మంజూరు
- త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో.. తక్షణ ఉపశమన చర్యలపై క్యాబినెట్ సబ్‌కమిటీ త్వరలో భేటీ కానుంది. అఖిలపక్ష సమావేశాన్ని కూడా నిర్వహించి..రాష్ట్రానికి తరువాయి 2లో

2006లోనే హోటల్ వ్యాపారం ప్రారంభించా

- శ్రద్ధపెట్టి ఉంటే.. 20 హోటళ్లు అయ్యేవి
- మీ బావమరిది కంపెనీకి రూ.1,000కోట్ల టెండర్ ఎలా వచ్చింది?
- మీ సోదరుల పెట్టుబడుల వెనుక మతలబేంటి?
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబానికి రూ.వేల కోట్ల ఆస్తులెలా వచ్చాయో ప్రజలకు చెప్పాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ''మీ బావమరిది కంపెనీకి అర్హత లేకపోయినా.. రూ.1,000 కోట్ల టెండర్ ఎలా వచ్చింది? మీ సోదరుడి ఏరోస్పేస్ కంపెనీకి రూ.200 కోట్ల విలువ చేసే భూమిని రూ.7 కోట్లకే ఎలా ఇచ్చారు? మీ మరో సోదరుడు అమెరికా నుంచి రూ.1,000 కోట్ల పెట్టుబడికి ముందుకు రావడం వెనుక ఉన్న మతలబేంటి? నిన్నటి వరకు పెద్దగా ఆస్తులు లేని మీ కుటుంబ సభ్యులకు అకస్మాత్తుగా రూ.వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి'' తరువాయి 2లో



కోట్లాది యువత ఆశల వేదిక


యూపీఎస్సీ: ప్రధాని మోదీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ 2లో

వారానికి 5 రోజుల బ్యాంకింగ్?

వైరల్ వార్తపై కేంద్రం క్లారిటీ

- ప్రతి శనివారం బ్యాంకులకు సెలవంటూ వైరల్ గెజిట్
- అది నకిలీదని వెల్లడించిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్
- ఆర్థిక శాఖ ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని స్పష్టీకరణ
- రెండు, నాలుగో శనివారాలు మాత్రమే సాధారణ సెలవులు
- సమాచారాన్ని అధికారిక వర్గాల నుంచి నిర్ధారించుకోవాలని



పీఐబీ సూచన

ప్రభుత్వరంగ బ్యాంకులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించారంటూ సోషల్ మీడియాలో గెజిట్ నోటిఫికేషన్ వైరలవుతోంది. అయితే అది నకిలీదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. ఇలాంటి నోటిఫికేషన్‌ను ఆర్థిక మంత్రిత్వ శాఖలోని తరువాయి 2లో

ఫ్లైదుబాయ్ పైలట్‌కు

'గుజరాత్ గరిమా' అవార్డు

- పైలట్ స్మిత్ మచ్చర్‌కు 'విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు'
- సహ పైలట్ దాడి చేసినా 174 మంది ప్రాణాలు కాపాడిన వైనం
- స్మిత్‌ను 'గుజరాతీ వీర పుత్రుడు'గా అభివర్ణించిన సీఎం 2లో
- అతడు త్వరగా కోలుకోవాలని సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు





వాణిజ్య గ్యాస్ ధర పెంపు..

పండగ సీజన్‌లో పిడుగు

- ఢిల్లీలో రూ. 62.50 పెరిగి రూ. 2,810కి చేరిన 19 కిలోల సిలిండర్
- హోటళ్లు, రెస్టారెంట్లపై ప్రభావం చూపే అవకాశం
- గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పు లేదు

దేశవ్యాప్తంగా పండగల సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో వాణిజ్య వినియోగదారులపై పెను భారం పడింది. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మరోసారి పెంచాయి. ఈ కొత్త ధరలు అక్టోబర్ 1వ తేదీ నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే, గృహ వినియోగదారులకు ఊరటనిస్తూ 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. తరువాయి 2లో

యూఎస్ వార్ ప్లాన్స్..

తెర పైకి ఎలాన్ మస్క్!

- ప్రాజెక్టుకు ఎలాన్ మస్క్ సహా ముగ్గురి నేతృత్వం
- 120 రోజుల్లో నివేదిక సమర్పణకు గడువు
- భూగర్భం నుంచి అంతరిక్షం వరకు యుద్ధాలపై అధ్యయనం
- స్వయంప్రతిపత్తి యుద్ధ వ్యవస్థలకు ప్రత్యేక కమాండ్
- సైనిక స్థావరాల భద్రతకు ఫోర్టెస్ అమెరికా


2లో

125 ఏళ్ల రికార్డు బ్రేక్..

ఈశాన్య భారత్‌కు కనీవినీ ఎరుగని కరువు

- ఈశాన్యంలో 125 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదు
- జూన్-సెప్టెంబర్ మధ్య రికార్డు స్థాయిలో వర్షపాత లోటు
- అస్సాం, మేఘాలయ, అరుణాచల్‌లో నాలుగు నెలలుగా వర్షా భావం
- సెప్టెంబర్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు.. ఆరో అత్యధికంగా రికార్డ్



- దేశవ్యాప్తంగానూ ఈ ఏడాది సాధారణం కన్నా తక్కువ వర్షపాతం

ఈశాన్య భారతదేశం గత 125 ఏళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో అత్యంత తక్కువ తరువాయి 2లో

కరవును ఎదుర్కొనేందుకు సిద్ధం

హైదరాబాద్ : రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో.. తక్షణ ఉపశమన చర్యలపై క్యాబినెట్ సబ్‌కమిటీ త్వరలో భేటీ కానుంది. అఖిలపక్ష సమావేశాన్ని కూడా నిర్వహించి..రాష్ట్రానికి అవసరమైన సాయం అందించాలని కోరుతూ కేంద్రానికి నివేదించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఉద్యోగులు, పింఛనుదారులకు కూడా మంత్రివర్గం శుభవార్త చెప్పింది. రెండు డీఏలను మంజూరు చేసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వివరాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.విదేశీ పర్యటనల్లో ఉండడంతో మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహరి హాజరు కాలేదు.

235 మండలాల్లో కరవు పరిస్థితులు

''రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై క్యాబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. దాదాపు 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. నిన్నటితో రుతుపవనాల కాలం కూడా ముగిసింది. దాదాపు 235 మండలాల్లో కరవు పరిస్థితులున్నాయి. ఈ ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నాం. త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతు సంఘాలతో పాటు వివిధ రంగాల నిపుణులతో మంత్రివర్గ ఉపసంఘం భేటీలు నిర్వహించి సలహాలు సూచనలు స్వీకరిస్తుంది. ఈ క్యాబినెట్ సబ్‌కమిటీ ఇచ్చే నివేదికపై త్వరలో అత్యవసర మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటుచేసి.. తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం. కరవు మండలాల ప్రకటనతో పాటు.. రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది. త్వరలోనే మంత్రుల బృందం దిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదిస్తుంది. ఎల్‌నినోతో సాగునీటికే కాకుండా.. తాగునీటి సమస్య కూడా ఉత్పన్నమవుతోంది. విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సాధారణంగా ఒక రోజుకు 15,000 మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా.. ఈ సీజన్లో అది రికార్డు స్థాయిలో 19,892 మెగావాట్ల పీక్ డిమాండ్‌కు చేరింది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని.. కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, కరెంటు సమీకరణపై దృష్టి పెట్టాలని తీర్మానించింది. దాదాపు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 4,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, 800 మెగావాట్ల పవన విద్యుత్తు యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించాం. కేంద్ర నిబంధనల మేరకు బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించాం. ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులకు 2024 నుంచి బకాయి ఉన్న వాటిలో రెండు డీఏలను వెంటనే మంజూరు చేస్తాం. అప్పటి నుంచి బకాయి పడ్డ ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లిస్తాం. ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.2500 కోట్లను దీనిపై వెచ్చించనుంది.

యూఎస్ వార్ ప్లాన్స్..
తెరపైకి ఎలాన్ మస్క్!

భవిష్యత్తులో యుద్ధాలు ఎలా ఉండబోతున్నాయి? వాటిని ఎదుర్కొనేందుకు ఎలాంటి అధునాతన సాంకేతికత అవసరం? సైనిక రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని ఎలా కొనసాగించాలి? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికేందుకు అమెరికా రక్షణ శాఖ కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్, రక్షణ రంగ సంస్థ ఆండ్యూరిల్ వ్యవస్థాపకుడు పామర్ లక్కీ, అమెరికా మాజీ ప్రతినిధుల సభ స్పీకర్ న్యూట్ గింగ్రిచ్‌లకు కీలక బాధ్యతలు అప్పగించింది.

120 రోజుల్లో నివేదిక

అమెరికా రక్షణ శాఖ ప్రారంభించిన 'ప్రాజెక్ట్ మెరిడియన్'కు ఈ ముగ్గురు సంయుక్తంగా నాయకత్వం వహించనున్నారు. రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. భవిష్యత్తు యుద్ధాల్లో అమెరికాకు అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన ఆయుధ వ్యవస్థలు, సైనిక సామర్థ్యాలను ఈ బృందం అధ్యయనం చేయనుంది. ప్రాజెక్టు ప్రారంభమైన 120 రోజుల్లోగా నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. ఇందులోని ప్రధాన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. రహస్య సమాచారంతో ప్రత్యేక అనుబంధాన్ని కూడా రూపొందించనున్నారు.

భూమి నుంచి అంతరిక్షం వరకు..

భవిష్యత్తు యుద్ధాల్లో భూగర్భ ప్రాంతాల నుంచి భూమి, చంద్రుడి మధ్య ఉన్న అంతరిక్ష ప్రాంతం వరకు ఎదురయ్యే సవాళ్లను ఈ అధ్యయనం పరిశీలించనుంది. ఇందుకు అవసరమైన సాంకేతికతను గుర్తించి, వాటిని సైనిక అవసరాలకు అనుగుణంగా త్వరగా అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి పెట్టనుంది. ఈ ప్రాజెక్టుకు అమెరికా రక్షణ శాఖ సాంకేతిక విభాగం అధిపతి ఎమిల్ మైఖేల్ సమన్వయకర్తగా వ్యవహరించనున్నారు. విద్యా, విధాన రూపకల్పన, పరిశ్రమలకు చెందిన నిపుణులు కూడా ఇందులో భాగం కానున్నారు.

మరో ఐదు కీలక ప్రాజెక్టులు

ప్రాజెక్ట్ మెరిడియన్‌తో పాటు మరో ఐదు కార్యక్రమాలను హెగ్‌సెత్ ప్రకటించారు. స్వయంప్రతిపత్తితో పనిచేసే యుద్ధ వ్యవస్థల అభివృద్ధి కోసం 2027 అక్టోబరు 1 నాటికి ప్రత్యేక కమాండ్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సైనిక స్థావరాల భద్రత, దేశీయంగా కీలక విడిభాగాల తయారీని పెంచేందుకు 'ఫోర్జ్ అమెరికా' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అత్యాధునిక రక్షణ వ్యవస్థలు, స్వయం సమృద్ధితో పనిచేసే విద్యుత్ సదుపాయాలతో కొత్త సైనిక స్థావరాన్ని నిర్మించనున్నారు. ఐదు విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక సైనిక శిక్షణ కార్యక్రమాలు, సైనికులకు మతపరమైన సహకారం అందించేందుకు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు కూడా ఈ ప్రణాళికల్లో ఉన్నాయి.

ఎవరికి ఏ రంగంలో అనుభవం?

ఎలాన్ మస్క్ 2002లో స్పేస్‌ఎక్స్‌ను స్థాపించారు. రాకెట్లు, అంతరిక్ష నౌకల తయారీ, ప్రయోగాల్లో ఆ సంస్థ కీలకంగా పనిచేస్తోంది. పామర్ లక్కీ అమెరికా రక్షణ సాంకేతిక సంస్థ ఆండ్యూరిల్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు. న్యూట్ గింగ్రిచ్ 1995 నుంచి 1999 వరకు అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్‌గా పనిచేశారు. వీరి అనుభవాన్ని భవిష్యత్తు యుద్ధాలకు అవసరమైన సాంకేతిక, వ్యూహాత్మక ప్రణాళికల రూపకల్పనలో వినియోగించుకోవాలని అమెరికా రక్షణ శాఖ భావిస్తోంది.

కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షల దరఖాస్తులే

హైదరాబాద్: ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువు దగ్గర పడుతున్నా ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే వస్తోంది. ప్రధానంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం6కు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయనే రాష్ట్ర ఎన్నికల అధికారుల అంచనాలు తారుమారయ్యాయి. 'సర్' సర్వేలో భాగంగా చిరునామాలో లేకపోవడం, శాశ్వతంగా వలస వెళ్లడం, మృతి చెందడం, డూప్లికేట్ (ఏఎస్‌డీ) కింది రాష్ట్రంలో మొత్తం 73.39 లక్షల ఓట్లను తొలగించారు.ఇందులో చాలా వరకు ఎలాంటి విచారణ లేకుండా ఏఎస్‌డీ జాబితాలో చేర్చి ఓట్లను తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. రాజకీయ పార్టీలు కూడా అంత మొత్తంలో ఓట్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తంచేశాయి. ఇలాంటి సందర్భాల్లో మళ్లీ ఫారం 6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల నుంచి ఫారం6 రూపంలో పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని భావించినా క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. వాస్తవంగా ఈ నెల 7 వరకు మాత్రమే ఫారాలు 6, 7, 8 దరఖాస్తులు ఇవ్వడానికి అవకాశం ఉంది. గాంధీ జయంతి, ఆదివారం సెలవు రోజులు పోను మిగిలిన మూడు, నాలుగు రోజుల్లో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వస్తాయనే అంచనాల్లో అధికారులున్నారు. ప్రధానంగా ఫారం6కు గురువారం వరకు 4.43 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వాస్తవానికి ఫారం6 ద్వారా పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని రాజకీయ పార్టీలు, ఎన్నికల అధికారుల అంచనా వేశారు. కానీ, ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు. ఫారం6 పత్రాలను ఎన్నికల అధికారులు అందుబాటులో ఉంచకపోవడం కూడా అందుకు కారణమనే ఆరోపణలున్నాయి. 'బీఎల్‌వోల వద్దకు వెళ్లి ఫారం6 పత్రాలు అడిగితే తమ వద్ద లేవని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులో ఇబ్బందులు వస్తుండడంతో కొత్తగా ఓటరు నమోదుకు ఆసక్తి చూపడం చూపడం లేదని' వివిధ పార్టీలు ఆరోపిస్తున్నాయి.

వాణిజ్య గ్యాస్ ధర పెంపు.. పండగ సీజన్‌లో పిడుగు

దేశవ్యాప్తంగా పండగల సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో వాణిజ్య వినియోగదారులపై పెను భారం పడింది. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మరోసారి పెంచాయి. ఈ కొత్త ధరలు అక్టోబర్ 1వ తేదీ నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే, గృహ వినియోగదారులకు ఊరటనిస్తూ 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్‌పై రూ. 62.50 పెరిగింది.దీంతో అక్కడ సెప్టెంబర్‌లో రూ. 2,747.50గా ఉన్న ధర ఇప్పుడు రూ. 2,810కి చేరింది. ముంబైలో రూ. 63 పెంపుతో సిలిండర్ ధర రూ. 2,701 నుంచి రూ. 2,764కి పెరిగింది. చెన్నైలో రూ. 66.50 పెరగడంతో కొత్త ధర రూ. 2,983గా నమోదైంది. అలాగే హైదరాబాద్‌లో రూ. 69 పెరగడంతో రూ.3065కి చేరింది. ఇతర నగరాలతో పోలిస్తే పాట్నాలో అత్యధికంగా రూ. 71.50 మేర ధర పెరిగింది. దీంతో అక్కడ సిలిండర్ ధర రూ. 3,029 నుంచి రూ. 3,100.50కి చేరింది. లక్నోలో రూ. 62.50 పెంపుతో సిలిండర్ ధర రూ. 2,932.50కి పెరిగింది. అహ్మదాబాద్‌లో రూ. 2,831.50, కన్యాకుమారిలో రూ. 3,046, లేహ్‌లో రూ. 3,450గా కమర్షియల్ సిలిండర్ ధరలు ఉన్నాయి.

2గృహ వినియోగదారులకు ఊరట

ఈ ధరల పెంపు కేవలం వాణిజ్య సిలిండర్లకు మాత్రమే పరిమితం కావడం గమనార్హం. ఇళ్లలో వాడే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధర యథాతథంగా కొనసాగుతోంది. ఢిల్లీలో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ. 942 వద్దే స్థిరంగా ఉండగా, ముంబైలో రూ. 941.50, చెన్నైలో రూ. 957.50, హైదరాబాద్‌లో రూ. 994గా ఉంది. దీంతో సామాన్య ప్రజలకు ఊరట లభించినట్లయింది.ఈ పెంపు హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సర్వీసులు, ఇతర వాణిజ్య సంస్థలపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు, డాలర్‌తో రూపాయి మారకం విలువ ఆధారంగా ప్రతి నెలా ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సవరిస్తుంటాయి. పండగల సీజన్‌లో ఈ పెంపు కారణంగా బయట ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

కోట్లాది యువత ఆశల వేదిక యూపీఎస్సీ: ప్రధాని మోదీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేదుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు.గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

125 ఏళ్ల రికార్డు బ్రేక్..
ఈశాన్య భారత్‌కు కనీవినీ ఎరుగని కరువు

ఈశాన్య భారతదేశం గత 125 ఏళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో అత్యంత తక్కువ వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారులు వెల్లడించారు. తూర్పు, ఈశాన్య భారతదేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కేవలం 1,017.1 మిల్లిమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. 1901లో ఐఎండీ వర్షపాత రికార్డులను ప్రారంభించినప్పటి నుంచి ఈ ప్రాంతంలో ఇదే అత్యల్పమని అధికారులు స్పష్టం చేశారు. సాధారణంగా దేశంలోనే అత్యధిక వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో ఈశాన్య రాష్ట్రాలు ముందుంటాయి. కానీ ఈసారి అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. రుతుపవనాల నాలుగు నెలల్లోనూ (జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్) ఈ మూడు సబ్‌డివిజన్లలో వర్షపాత లోటు కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. వ్యవసాయం, తాగునీరు, ఇతర ఆర్థిక కార్యకలాపాలకు పూర్తిగా నైరుతి రుతుపవనాలపైనే ఆధారపడే ఈ ప్రాంతంపై ఈ వర్షాభావం తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో అస్సాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసినప్పటికీ, మొత్తం సీజన్‌లో ఏర్పడిన లోటును అది పూడ్చలేకపోయింది. దేశవ్యాప్తంగా చూసినా, ఈసారి రుతుపవనాల సీజన్ సాధారణం కంటే తక్కువ వర్షపాతంతోనే ముగిసింది. దేశవ్యాప్తంగా జూన్-సెప్టెంబర్ మధ్య 759.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇది 1901 తర్వాత 13వ అత్యల్ప వర్షపాతం కాగా, 2001 తర్వాత నాలుగో అత్యల్పం. అయితే, దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఈశాన్యంలో వర్షపాత లోటు చాలా ఎక్కువగా ఉంది. వర్షాలు తగ్గడమే కాకుండా ఈశాన్యంలో సెప్టెంబర్ నెల అసాధారణంగా వెచ్చగా గడిచింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో సగటు ఉష్ణోగ్రత 27.95 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సాధారణం కంటే 0.74 డిగ్రీలు ఎక్కువ. 1901 తర్వాత సెప్టెంబర్‌లో నమోదైన ఆరో అత్యధిక సగటు ఉష్ణోగ్రత ఇదే కావడం గమనార్హం. రాబోయే అక్టోబర్‌లో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.

వారానికి 5 రోజుల బ్యాంకింగ్? వైరల్ వార్తపై కేంద్రం క్లారిటీ

ప్రభుత్వ రంగ బ్యాంకులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించారంటూ సోషల్ మీడియాలో గెజిట్ నోటిఫికేషన్ వైరలవుతోంది. అయితే అది నకిలీదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. ఇలాంటి నోటిఫికేషన్‌ను ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం జారీ చేయలేదని తెలిపింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఎస్‌బీఐ సహా అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్రం ప్రతి శనివారం సెలవు ప్రకటించిందని ఆ నకిలీ గెజిట్‌లో ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ రంగ బ్యాంకులకు ప్రతి నెలా రెండు, నాలుగో శనివారాలు మాత్రమే సెలవులు ఉన్నాయి. మిగిలిన శనివారాల్లో బ్యాంకులు సాధారణంగా పనిచేస్తాయి. 2015లో రెండు, నాలుగో శనివారాలను ప్రభుత్వ రంగ బ్యాంకులకు సెలవులుగా ప్రకటించారు. వైరల్ అవుతున్న పత్రాలను చూసి వెంటనే నమ్మవద్దని పీఐబీ ప్రజలను కోరింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం విషయంలో అధికారిక వర్గాల ద్వారా వివరాలు నిర్ధారించుకున్న తర్వాతే షేర్ చేయాలని సూచించింది. అనుమానాస్పద సమాచారాన్ని పీఐబీ ఫ్యాక్ట్ చెక్‌కు పంపించాలని తెలిపింది. బ్యాంకులకు ఐదు రోజుల పని వారాన్ని అమలు చేయాలన్న డిమాండ్ నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఇటీవల సమ్మెకు పిలుపునిచ్చాయి. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం బ్యాంకింగ్ సేవలకు అంతరాయం తగ్గించేందుకు సెప్టెంబర్ 27న ఆదివారం కూడా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు పనిచేసేలా చర్యలు తీసుకుంది. ఆ తర్వాత చర్చలు ఫలప్రదం కావడంతో బ్యాంకులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి.

ఫ్లైదుబాయ్ పైలట్‌కు 'గుజరాత్ గరిమా' అవార్డు

ఫ్లైదుబాయ్ విమానంలో సహ పైలట్ జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ, అసాధారణ ధైర్యసాహసాలతో 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు గుజరాత్ ప్రభుత్వం 'విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు'ను ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ స్వయంగా వెల్లడించారు. దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. సహ పైలట్ విమానాన్ని కూల్చివేసే క్రమంలో ఆకస్మికంగా కెప్టెన్ స్మిత్‌పై గొడ్డలి (క్రాష్ యాక్స్) వంటి వస్తువుతో దాడికి పాల్పడ్డాడు.

ఘనంగా బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణన్న జన్మదిన వేడుకలు

ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న జన్మదిన వేడుకలను రంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన బీసీ సేన కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్క కృష్ణన్నకు నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి, గజమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు బీసీ సేన నాయకులు మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతి, వెనుకబడిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం బర్క కృష్ణన్న చేస్తున్న అలుపెరుగని పోరాటం అభినందనీయమన్నారు. తనపై



అభిమానంతో వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సూప ప్రకాష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి పేట జయశ్రీకాంత్, షాద్నగర్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీను, షాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కోర్ కమిటీ సభ్యులు చిన్న బాల్రాజ్, షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి, కొందుర్గు మండల అధ్యక్షురాలు అనిత, షాద్నగర్ పట్టణ అధ్యక్షురాలు కె.సరస్వతి, ఉపాధ్యక్షురాలు పద్మ, షాబాద్ ఉపాధ్యక్షులు మహేందర్, చౌదరిగూడ మండల ఉపాధ్యక్షులు అమృతం దామోదర్, చౌదరిగూడ మండల ప్రధాన కార్యదర్శి కె. సంధ్య, వెంకటేష్, చిట్టి యాదమ్మతో పాటు బీసీ సేన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివిస్ కృషి అభినందనీయం

- సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పరిసర గ్రామాల్లో నిరుపేదల విద్యాభివృద్ధికి పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం దివిస్ పరిశ్రమ సహకారంతో రూ.50,53,560ల విలువైన 1,25,270నోట్ పుస్తకాలను సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధికి, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూప్ రెడ్డి, వార్డు సభ్యుడు అమరావతి, ఫైర్మెన్ సుగుణమ్మ, దివీస్ పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్ల తొలగింపు పేరుతో ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు

- సయ్యద్ హైదర్



ప్రజాస్ఫూర్తి, భైంసా:బోగస్ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల తొలగింపును ఆమ్ ఆద్మీ పార్టీ సమర్థిస్తుందని, అయితే ఆ పేరుతో ఒక వర్గానికి చెందిన ఓటర్లను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ అన్నారు.ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై ఫిర్యాదులు చేసినప్పటికీ కొందరి పేర్లను తిరిగి చేర్చలేదనే ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరికొందరిని చనిపోయినవారిగా, ఇంకొందరిని ఆ ప్రాంతం వదిలి వెళ్లిపోయినవారిగా చూపించి ఓటు హక్కును తొలగించడంపై ప్రజల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని, దాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘమే వివాదాలకు తావిచ్చే విధంగా వ్యవహరించడం ఆందోళనకరమని అన్నారు. ఈ పరిణామాలకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తోందని స్పష్టం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో యువత, పౌర సమాజ కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా ఐక్యమై ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని సయ్యద్ హైదర్ పిలుపునిచ్చారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

కేంద్రం మెడలు వంచైనా ఓబీసీల హక్కులు సాధిస్తాం

*** షాద్నగర్ ఎమ్మెల్యే, టిపిసిసి ఓబీసీ సెల్ చైర్మన్ వీర్లపల్లి శంకర్**



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్:దేశంలో బీసీల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ మెడలు వంచైనా ఓబీసీల న్యాయమైన వాటాను సాధించి తీరుతామని షాద్నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న ఓబీసీ గర్జన కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా షాద్నగర్ ఎమ్మెల్యే, టిపిసిసి ఓబీసీ సెల్ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఓబీసీలను జనగణనలో చేర్చకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది బీసీలతో కనీవినీ ఎరుగని రీతిలో భారీ 'ఓబీసీ జనగర్జన' సభను నిర్వహిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితర ఓబీసీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చర్చి ప్రహరీ గోడ బేసిమెంట్ కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి

*** బిషప్ దుర్గం ప్రభాకర్ ఆవేదన**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట రూరల్ మండలం కేసారం గ్రామంలోని బేతెస్థ ప్రార్థనా మందిరం ప్రహరీ గోడ బేసిమెంట్ను అక్రమంగా కూల్చివేశారని, తనను బెదిరిస్తున్న ఆర్.ఎం.పి. డాక్టర్ చింత ఇంద్రయ్య, ఆయన భార్య అంగన్వాడీ టీచర్ చింత సుధారాణి తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిషప్ దుర్గం ప్రభాకర్ కోరారు. చర్చిలో ప్రార్థనలు చేయవద్దని బెదిరిస్తున్నారని, తనకు ప్రాణహాని ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు, మరోసారి ఫిర్యాదు చేసి సూర్యాపేట జిల్లా ఎస్పీని కలిసి రక్షణ కల్పించాలని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగిలి ఎల్లయ్య, అబ్రహం, సుధాకర్, కరుణశ్రీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల అనుభవాన్ని ఉపయోగించుకోవాలి

*** వయోవృద్ధుల దినోత్సవం లో అదనపు కలెక్టర్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్లో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నండ్యాల ప్రేమ్ కరణ్ రెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, కుటుంబాల ఎదుగుదలలో వృద్ధుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. వయసు పైబడిన వారిని భారంగా భావించకుండా, వారి అనుభవాలను నేటితరం మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం: వయోవృద్ధుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన "తల్లిదండ్రుల , సీనియర్ సిటిజన్ల పోషణ, సంరక్షణ చట్టం" 2007 పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హిమబిందు మాట్లాడుతూ.. వయోవృద్ధుల కోసం కోర్టులో ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క వయవృద్ధులు ఆ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై. శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లావణ్యకుమారి, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శశికుమార్, పర్యవేక్షకులు నాగరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, సుదర్శన్ రెడ్డి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వయోవృద్ధుల సంరక్షణ కేంద్రం కోఆర్డినేటర్ నవీన్, భీమనపల్లి శ్రీకాంత్ తదితరులున్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, సివిల్ సప్లైస్, వ్యవసాయ, సహకార, మెప్మా తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీక్లీనర్లు,తూకం పరికరాలు తదితర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్నీ బ్యాగుల కొరత,ధాన్యం రవాణాలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకు తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లైస్ డీఎం హరికృష్ణ, సివిల్ సప్లైస్ అధికారి రోజారాణి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల అనుభవం సమాజానికి మార్గదర్శకం

*** ఎమ్మెల్సీ రవీందర్ రావు,ఎమ్మెల్యే మురళీ నాయక్**




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. అనంతరం 'తొలిముద్ద కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి చిన్నారులకు స్వయంగా ఆహారం అందించారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం కోసం చేస్తున్న కృషిని అభినందించారు.అనంతరం జరిగిన వయోవృద్ధుల దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే మురళీ నాయక్,కలెక్టర్ స్నేహ శబరిష్, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ, వయోవృద్ధుల అనుభవం, సూచనలు సమాజాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.వారి హక్కుల రక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ, కుటుంబాల్లో మానవీయ విలువల ద్వారానే నిజమైన భద్రత లభిస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను, వృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవడం కుటుంబ సభ్యుల కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,జిల్లా కేంద్రంలో వారి కోసం నందనవనం తరహాలో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, పెద్దలను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని, వారికి ఆరోగ్య సేవలు, పింఛన్లు, సంక్షేమ పథకాలను పార దర్శకంగా అందిస్తున్నామని తెలిపారు.సైబర్ మోసాలు,ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ మధుసూధన రాజు, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, సిబ్బంది రాజు, హరీష్,బిక్షపతి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తయ్య,ప్రధాన కార్యదర్శి రామారావు, రామిరెడ్డి,ఉపేందర్, రవీందర్ గుప్తా, వయోవృద్ధులు పాల్గొన్నారు

రాయిని గూడెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి:తెలంగాణ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ ప్రారంభించింది ఈ పంపిణీలో భాగంగా రాయిని గూడెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులా సర్పంచ్ రామాంజిగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేద నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల మరింత సులభంగా పారదర్శకంగా అందించాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ శ్రీకారం చుట్టిందన్నారు.రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత ఆధునికరించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రతను అందించడంతోపాటు ప్రభుత్వం సమక్షేమ పథకాల ప్రయోజనాల సులభంగా అందెలా ఈస్మార్ట్ కార్డులు ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత మాజీ ఎంపీటీసీ బల్దూర్ సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవదానం ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు, మెంబర్స్ గుండు లక్ష్మమ్మ ,రాచమల్ల శ్రీకాంత్, పిడమర్తి ఈశ్వరమ్మ, రేషన్ డీలర్ గుండు గురవయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంభాయ, యూత్ అధ్యక్షుడు గుండు అశోక్ ,నియోజకవర్గ యూత్ నాయకుడు గుండు నరేష్, గుండు వీరస్వామి, గంట లింగయ్య ,మేకపోతు లక్ష్మీనారాయణ ,జిపిఓ గోపయ్య, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మధు యాష్కి గౌడ్ ను సన్మానించిన నాగా సీతారాములు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం:ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఏఐపీసీ) చైర్మన్గా నియమితులైన మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతా రాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన స్వగృహంలో మధు యాష్కీ గౌడ్ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు యాదవ్ మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీగా మధు యాష్కీ గౌడ్ అందించిన సేవలు, విదేశాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఏఐపీసీ చైర్మన్గా ఆయనకు బాధ్యతలు అప్పగించడం తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు గర్వకారణమని పేర్కొన్నారు.మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ప్రొఫెషనల్స్,విద్యావంతులను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసేందుకు మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆయనపై ఉంచిన నమ్మకానికి ఈ నియామకం నిదర్శనమన్నారు.

సంగ్రహణాత్మక పరీక్షల నిర్వహణపై పరిశీలన

*** పదో తరగతి విద్యార్థులకు అధికారుల సూచనలు**



లింగాలఘణపురం/ జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లాలోని లింగాలఘణపురం మండలకేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి బి.రఘూజీ, మండల వి ద్యాశాఖాధికారి పి.విష్ణుమూర్తి, పరీక్షల విభాగం సభ్యుడు ఎం.రామరాజు సం దర్శించారు. పాఠశాలలో జరుగుతున్న సంగ్రహణాత్మక పరీక్షల నిర్వహణ,మూల్యాంకన విధానాన్ని పరిశీలించి, అధి కారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల తో మాట్లాడిన అధికారులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ప్ర ణాళికాబద్ధంగా చదవాలని, సమయ పాలన పాటిస్తూ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.సునీత పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ఛభారత్ – కాలనీల్లో చెత్త సేకరణ,ప్లాస్టిక్పై అవగాహన

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :స్వచ్ఛత పక్షోత్సవంలో భాగంగా కేంద్రీయ విద్యాలయం, మహబూబాబాద్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదర్శనగర్ కాలనీ, తీగల సత్యనారాయణ కాలనీలలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గ ప్రసాద్,శృతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా విద్యార్థులు రోడ్లపై పేరుకుపోయిన చెత్తను స్వయంగా సేకరించి,పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ,పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చూపిన సేవా స్ఫూర్తి,సామాజిక బాధ్యతను కాలనీవాసులు అభినందించారు. చిన్న వయసులోనే సమాజం పట్ల బాధ్యతతో స్వచ్ఛత కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు.చెత్తను రోడ్డుపై వేయకండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి,ప్లాస్టిక్ను నివారించండి అనే సందేశాన్ని విద్యార్థులు ప్రజల్లోకి తీసుకెళ్లారు.



నారాయణ స్కూల్‌లో ఈచాంప్స్ కాన్ఫరెన్స్

*** నారాయణ స్కూల్‌లో ఘనంగా ఈ-చాంప్స్ స్టూడెంట్-లెడ్ కాన్ఫరెన్స్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:పాల్వంచ నెహ్రూనగర్‌లోని నారాయణ స్కూల్ పాల్వంచ శాఖలో గురువారం ఖమ్మం ఏజీఎం రాంకీ ఆధ్వర్యంలో ఈచాంప్స్ స్టూడెంట్‌లెడ్ కాన్ఫరెన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాల్వంచ ఎంఈఓ శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతికుమార్, ఆర్‌అండ్‌డీ స్వాతిలక్ష్మి, ఈచాంప్స్ కోఆర్డినేటర్ వినోద, వైస్ ప్రిన్సిపాల్ శైలజ, అలియా, శ్రీలత, కళ్యాణి, ఉష, దీప్తి, సరస్వతి, జాహ్నవి, శివజ్యోతి, లక్ష్మీప్రియ, పీఈటీ వినయ్, ఏవో వీర, లైఫ్ స్కిల్ ట్రైనర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న హోటల్స్, రెస్టారెంట్స్, బేకరీలలో తనిఖీలు నిర్వహించాలి

*** పివైఎల్ జిల్లా నాయకులు పోలేబోయిన కిరణ్**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:జిల్లా వ్యాప్తంగా ఉన్న హోటల్స్, రెస్టారెంట్స్ బేకరీలలో అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించాలని పివైఎల్ జిల్లా నాయకులు పోలేబోయిన కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొన్ని బేకరీలలో కాలం చెల్లిన పదార్థాలతో, నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని, ఇది ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్ ఎస్ బేకరి లాంటి చోట్ల పరిశుభ్రత లేకుండా ఆహారం తయారు చేస్తున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ లు,అధికారులు వాటి లైసెన్సులు రద్దు చేయకుండా సిజ్ చేసి, జరిమానా తో సరిపెట్టి, చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ లు ప్రతిరోజూ తనిఖీలు చేయకపోవడం వల్లే ఇలా జరుగుతోందని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని, తక్షణమే జిల్లా కలెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించాలని కోరారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ నిలిపివేయాలని ధర్నా



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సోతుకు ప్రవీణ్‌కుమార్, సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు గుర్రం దేవేందర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే తొలగించిన ఓటర్ల పేర్లను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు నేరెళ్ల జోసెఫ్, మట్టి కృష్ణ, ఆకుదరి రమేష్, రాజయ్య, గడ్డం సరూప్, గంప శ్రావణి, ఇటుకల శ్రీలత, పోతుగంటి స్వప్న, మట్టి నాగమణి, పాండవుల రాజేశ్వరి, జెట్టి శోభారాణి, బిక్షపతి, కంకణాల గట్టయ్య, జంపయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నైనుపాకలో ఘనంగా పోషణ్ అభియాన్ ఉత్సవాలు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): చిట్యాల మండలం నైనుపాక రైతువేదికలో పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆకునూరి సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి నైనుపాక సర్పంచ్ నక్క భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. గర్భిణులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డి రాములు, ఆలయ చైర్మన్ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి గోల్కొండ శ్రీకాంత్, హైస్కూల్ హెచ్ఎం సుధాకర్, సీఆర్‌పీ తిరుపతి, పీఎస్ హెచ్ఎం తిరుపతి, వీవో అధ్యక్షురాలు ఎండీ దర్గా, ఏఎన్ఎం లహరి, అంగన్‌వాడీ టీచర్లు సుభద్ర, సుజాత, కరుణ, ఆయాలు, ఆశా వర్కర్లు, వీవోఏలు, గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్‌తో సౌర విద్యుత్ సద్వినియోగం

*** సేవా సేతు కార్యక్రమంలో అవగాహన సదస్సు**



ప్రజాస్ఫూర్తి,భైంసా:గృహ వినియోగదారులు సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకుని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని విద్యుత్, బ్యాంకింగ్ శాఖల అధికారులు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజ్లీ యోజన' పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం నిర్మల్ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సేవా సేతు కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పథకం కింద గృహాలపై రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంత అవసరాలకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడంతో పాటు విద్యుత్ బిల్లుల భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులకు బ్యాంకులు సకాలంలో రుణ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సౌర విద్యుత్ వినియోగం వల్ల సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అధికారులు వివరించారు. ప్రజలు పథకంపై పూర్తి అవగాహన పెంచుకుని అందుబాటులో ఉన్నప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ డివిజనల్ ఇంజినీర్ నాగరాజు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, టౌన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్‌తో, విద్యుత్, బ్యాంకింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనకు సమష్టి కృషి అవసరం

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, నివారణ చర్యలు పాటించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. ప్రభుత్వం ఎయిడ్స్ నివారణ, నియంత్రణకు అవసరమైన పరీక్షలు,వైద్య సేవలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల వరకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎయిడ్స్ నిర్మూలన ఒక్క ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని కోరారు.అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ డా. మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్యాయం చేస్తే ఎర్రజెండా సహించదు : సిపిఎం



జనగామ, ప్రజాస్ఫూర్తి : మూడో విడత ఇందిరమ్మ ఇళ్ల స్థలాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న 72 మంది పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. పేదల సమస్యలను పరిష్కరించకుండా వారికి అన్యాయం చేస్తే ఎర్ర జెండా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా విని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.పట్టణంలో గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,144 మంది పేదలకు స్థలాలు కేటాయించినప్పటికీ మౌలిక వసతులు,గృహ రుణాలు అందక పలువురు ఇళ్లు నిర్మించుకోలేకపోయారని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని 72 మంది కోసం గతంలో అధికారుల సమక్షంలో డ్రా నిర్వహించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించారని పేర్కొన్నారు సమస్యలను పరిష్కరించకపోతే జనగామ జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య,పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, ఎం డీ అజారుద్దీన్,తుట్టి దేవదానం,మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షుడు కళ్యాణం లింగం,నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వెలిదండలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి :గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ యానాల సోమయ్యల చేతుల మీదుగా ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పారదర్శకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేదలకు ఆహార భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీపీవో పల్లపు శ్రీనివాసరావు, రేషన్ డీలర్ మాశెట్టి అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రామయ్య, ఎలుగురి వెంకట నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జంగం కోటేశ్వరరావు ,వార్డు సభ్యులు కామల్లా వెంకటి, ములకలపల్లి నాగరాజు, కామల్లా లలిత,దుగ్గి చైతన్య,యూత్ నాయకులు కందుల వినోద్, నాయకులు పంగల అంజయ్య చారి, అనంతు సైదులు, బెల్లంకొండ రవి, కామల్లా లుకాస్, కామల్లా ధైర్యప్పతో పాటు గ్రామ లబ్ధిదారులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింగరేణిలో 22 మెరుగైన అగ్రిమెంట్లను సాధించిన ఘనత ఏఐటీయూసీ



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):సింగరేణిలో 22 మెరుగైన అగ్రిమెంట్లను సాధించిన ఘనత ఏఐటీయూసీ గుర్తింపు సంఘానిదేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు.భూపాలపల్లిలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో నిర్వహించిన జనరల్‌బాడీ సమావేశంలో వారు మాట్లాడారు.మెడికల్ బోర్డు, పెరిక్స్‌పై ఆదాయపన్ను, కార్మికుల సొంతింటి పథకం, మారుపేరు సమస్య తదితర 22 అంశాలపై యాజమాన్యంతో చర్చించి అగ్రిమెంట్లు సాధించామని తెలిపారు.వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగుతుందన్నారు. భూపాలపల్లి ప్రాంతానికి పీవీఎన్ఆర్ ఓసీ రానుందని తెలిపారు.ఈనెల 3న జరిగే ఆర్ఎల్‌సీ సమావేశంలో చర్చ అనంతరం ప్రకటన వెలువడుతుందని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు.ఏఐటీయూసీపై ఇతర సంఘాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని కార్మికులు తిప్పికొట్టాలని, కార్మిక హక్కుల కోసం ఎర్రజెండా సంఘం నిరంతరం పోరాడుతోందని అన్నారు. సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఏఐటీయూసీ నాయకులు మాతంగి రామ్‌చందర్, జి. సుధాకర్‌రెడ్డి, జి. శ్రీనివాస్, తోట రామచందర్, రవికుమార్, నూకల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. సుమారు 500 మంది కార్మికులు హాజరయ్యారు.

దామన్న ఆశయ సాధన కోసం పని చేయాలి



ప్రజాస్ఫూర్తి,సూర్యాపేట: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతా భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోరిశెట్టి లక్షాది లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. దామన్న పేదల సంక్షేమం కోసం పాటుపడే వారని ప్రభుత్వ పథకాలు పేదలకు అందించే వారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎలిమినేటి అభినయ్,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, వీరన్ననాయక్, ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, రాజేష్ రెడ్డి, యామా సంతోష్ తదితరులు పాల్గొన్నారు

మైసిరెడ్డిపల్లి రోడ్డు సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు



మేడ్చల్ (ప్రజాస్ఫూర్తి): మైసిరెడ్డిపల్లి దుర్గమ్మ ఆలయం నుంచి డబిల్‌పూర్ వరకు రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ డబిల్‌పూర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు గురువారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రోడ్డు సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన డబిల్‌పూర్ ప్రవీణ్, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్, మైసిరెడ్డిపల్లి దుర్గమ్మ ఆలయం నుంచి డబిల్‌పూర్ వరకు రోడ్డు అభివృద్ధికి సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయిస్తానని హామీ ఇచ్చినట్లు ప్రవీణ్ తెలిపారు.ఎంపీ హామీతో రోడ్డు అభివృద్ధి పనులకు మార్గం సుగమం కానుందని బీజేపీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పేయాల చంద్రశేఖర్, దాత సంతోష్, పేయాల సుధాకర్, నల్లవెల్లి భిక్షపతి, బండారు నరసింహ, డబిల్‌పూర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఆటో ప్రమాదం లో మృతి చెందిన గాయత్రి కో ఆపరేటి వ్ బ్యాంకు ఖాతాదారుడి కుటుంబానికి రూ.లక్ష ప్రమాద బీమా చెక్కును జన గామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ అందజేశారు. పాల కుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెం దిన వంగాల నాగరాజు గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంకులో ఖాతాదారుడిగా ఉన్నారు. ఇటీవల ఆటో ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో, బ్యాంకు ప్రమాద బీమా పాలసీ కింద నామినీగా ఉన్న ఆయన తల్లిదండ్రులకు రూ.లక్ష బీమా చెక్కును చైర్‌పర్సన్ చేతుల మీ దుగా అందజేశారు.. కార్య క్రమంలో బ్యాంకు మేనేజర్ పోలు ప్రవీ ణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు అధ్యక్షులు మిద్దేపాక స్టాలిన్, పొన్నం గణేష్, చాప్పుల మహేష్, ఇందిరాగాం ధీ, మాధవి, నాకతి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్కూటీలో ఒక్కసారిగా మంటలు

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం గోధుమవాగు బ్రిడ్జి సమీపంలో గురువారం ఈస్కూటీ దగ్గమైంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఓ కిరాణా దుకాణం ఎదుట నిలిపి ఉంచిన ఎలక్ట్రిక్ స్కూటీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీ అధికంగా వేడెక్కడంతోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు.మంటలు వ్యాపించడాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు నీళ్లు, ఇసుకతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. క్షణాల్లోనే మంటలు పూర్తిగా వ్యాపించడంతో స్కూటీ కాలిబూడిదైంది. ఎండ తీవ్రత దృష్ట్యా ఈస్కూటీలను ఎక్కువసేపు ఎండలో నిలిపి ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు సూచించారు

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ప్రజాస్ఫూర్తి,భైంసా:నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.గ్రామాల్లోని సమస్యలు, పెండింగ్ పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయ, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.గ్రామపంచాయతీ, వీఓ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ కు ఘన సన్మానం

సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం:కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన , డి డబ్ల్యు ఓ స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మానంలో విద్యానగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ సభ్యులు ఎం. సీతారామశాస్త్రి , ఎస్.కె కాశీం , దండమూడి రవీంద్ర ను వారు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైలు ప్రయాణంలో సీనియర్ సిటిజన్స్ కు రాయితీ పునరుద్ధరించాలని , వృద్ధుల కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని వారు కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . అనంతరం సన్మాన గ్రహీతలను వారు అభినందించారు .ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ సురేష్ కుమార్ , అబ్దుల్ రషీద్ , సీనియర్ సిటిజన్స్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ మట్టి వాసనతో 'ది పారడైజ్' ఆకట్టుకుంది

*** మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మీ థియేటర్ లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ 'ది పారడైజ్' సినిమాను వీక్షించారు. మాజీ ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ కుమారి బిందు ఆంగోత్ తో కలిసి సుమారు 220 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆమె సినిమా వీక్షించారు.మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, 'ది పారడైజ్' సినిమా అణచివేతకు గురైన ఒక సమాజం కథను చెప్పే ప్రయత్నం చేసిందని అన్నారు. తెలంగాణ భాష, యాస,పదజాలం, జానపద సంస్కృతి, తెలంగాణ మట్టి వాసన వంటి అంశాలను కథలో భాగంగా చూపించడం ఆకట్టుకుందని తెలిపారు. సినిమాలో కేసీఆర్ ప్రస్తావనకు సంబంధించిన సన్నివేశాలు వచ్చినప్పుడు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన స్పందన కనిపించిందని ఆమె అన్నారు. ముఖ్యంగా ప్రియదర్శి పోషించిన శంకరన్న పాత్ర, తెలంగాణ యాస, మాట తీరు, బాడీ లాంగ్వేజ్ తనను ఆకట్టుకున్నాయని, ఆ పాత్రను చూస్తున్నప్పుడు తెలంగాణ ఉద్యమ రోజులు, కేసీఆర్ జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని తెలిపారు.సినిమాలోని కొన్ని సంభాషణలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా ఆలోచింపజేసేలా ఉన్నాయని సత్యవతి రాథోడ్ అన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగేలా లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించాలని కాచవారిగూడెం గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యుడు జనిగెల నర్సింహారావు, 5వ వార్డు సభ్యుడు తగుల్ల నర్సింహారావు, 7వ వార్డు సభ్యురాలు బరిగెల కల్యాణి,8వ వార్డు సభ్యుడు జాట్ల వెంకటేశ్వర్లు గ్రామ పంచా యతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.నిజమైన నిరుపేదలు,సొంత ఇల్లు,భూమి, స్థిరచరాస్తులు లేని అర్హుల పేర్లను ఎల్ 3 జాబితాలో,అర్హత లేని ఇతరుల పేర్లను ఎల్ 1 జాబితాలో చేర్చినట్లు వార్డు సభ్యులు వినతిలో పేర్కొన్నారు.దీంతో నిజంగా ఇల్లు అవసరమైన పేదలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు.గ్రామంలో సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి,వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం కల్పించాలని కోరారు.లబ్ధిదారుల ఇళ్ల పరిస్థితి,భూములు,ఆస్తులు, కుటుంబ ఆర్థిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఆధారంగానే తుది జాబితా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే రూపొందించిన జాబితాను మరోసారి సమగ్రంగా పరిశీలించి,అనర్హుల పేర్లు ఉంటే తొలగించి అర్హులైన పేదలకు అవకాశం కల్పించాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో చోటు దక్కని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించి నిజమైన పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

అక్టోబర్ 9న భూపాలపల్లిలో మెగా జాబ్‌మేళా

*** 300కు పైగా కంపెనీలు.. 20 వేల మంది యువతను సమీకరించడమే లక్ష్యం**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అక్టోబర్ 9న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రౌండ్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఐడీఓసీలో జాబ్‌మేళా ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జాబ్‌మేళాలో 300కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, సుమారు 20 వేల మంది నిరుద్యోగ యువతను సమీకరించి ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించనున్నారని,ఎంపీ కడియం కావ్యతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో నిరుద్యోగ యువత వివరాలను అక్టోబర్ 6లోగా సేకరించి, గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువతకు ఉచిత రవాణా, మేళా ప్రాంగణంలో మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈసారి కూడా సింగరేణి, జెన్కో, టాస్క్‌తో పాటు ప్రభుత్వ శాఖల సమన్వయంతో మేళాను విజయవంతం చేయాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు మేళా ప్రాంగణంలోనే ఇంటర్వ్యూలు నిర్వహించి నియామక పత్రాలు అందించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పీ నరేష్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, కమిషనర్ ఉదయ్ కుమార్, డీఆర్‌డీఓ బాలకృష్ణ, సింగరేణి జీఎం రాజేశ్వరరెడ్డి, జెన్కో ఎస్ఈ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దారిని కబ్జా చేస్తే చర్యలు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ఆటంకంగా ఉన్న దారి కబ్జా సమస్యను వెంటనే పరిష్కరించి,నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అధికారులను కోరారు. చిట్యాల మండలం వెంచరామి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గురువారం ఆయన పరిశీలించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, కంకర తదితర సామగ్రిని తరలించే దారిని కొందరు కబ్జా చేయడంతో పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. దారి సమస్య కారణంగా పేదల ఇళ్ల నిర్మాణం నిలిచిపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ దారిని ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే అధికారులు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.చిట్యాల తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి దారిని పరిశీలించి, కబ్జా సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మరణించిన పుల్లయ్యకు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి: మండలం లోని లోతుకుంట గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బిజెపి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు పాక పుల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ మరణ వార్త తెలుసుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, పాడే మోసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పుల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ బిజెపి జిల్లా నాయకులు లింగస్వామి, కిష్టయ్య,అశోక్ రెడ్డి,రామ నర్సు జిల్లా మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

*** టీయూడబ్ల్యూజే(143) జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్**



ప్రజా స్ఫూర్తి , నల్గొండ: జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే క్యాష్ లెస్ చికిత్స అందించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారం రోజులపాటు టీయూడబ్ల్యూజే(143) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పోస్టు కార్డుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే(143) తిప్పర్తి మండల కమిటీని అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు.టీయూడబ్ల్యూజే 143 అనే సంఘం జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు . జర్నలిస్టుల సంక్షేమం కోసం గతంలో హెల్త్ కార్డుల సాధనతో పాటు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం, వారి పిల్లల విద్యకు చేయూత అందించినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ అల్లం నారాయణ ఆధ్వర్యంలో కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం జర్నలిస్టుల హెల్త్ కార్డులు కొన్ని ఆసుపత్రుల్లోనే పరిమితంగా అమలవుతున్నాయని, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో కార్డులు చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీకి అభినందనలు.. టీయూడబ్ల్యూజే(143) తిప్పర్తి మండల నూతన అధ్యక్షుడిగా జేరుపోతుల సైదులు గౌడ్ (సీనియర్ జర్నలిస్టు), ప్రధాన కార్యదర్శిగా జంజరాల రవికుమార్ (నమస్తే తెలంగాణ) ఎన్నికైన సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఫహీం,నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, దండంపల్లి రవికుమార్ గౌడ్, గంట సైదులు,మామిడి వెంకటేశ్వర్లు,కారింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ విద్యార్థులకు ఎంబిబిఎస్ సీట్లు

అభినందించిన కరస్పాండెంట్ గంగరవేణి రవి.



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 2022-23 విద్యా సంవత్సరంలో చదివిన ఇద్దరు విద్యార్థులు ఎంబీబీఎస్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించారు. లింగంపల్లి మల్లికార్జున్‌రావు సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో బెజ్జంకి నీలిమ జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి విద్యార్థులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ప్రతి ఏడాది పాఠశాల విద్యార్థులు వైద్య విద్యలో సీట్లు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

సారా కాంతులు.. విద్యావికాసం.. ఆరోగ్య భద్రత

: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కలెక్టర్ హరిత యాక్షన్ ప్లాన్!



ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్ఫూర్తి: పర్యావరణ రక్షణ, విద్యాప్రమాణాల పెంపుదల, ప్రజారోగ్య పరిరక్షణ , మహిళా శిశు సంక్షేమమే ధ్యేయంగా ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా బహుముఖ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ కె. హరిత. గురువారం జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి పలు సమీక్షా సమావేశాలు మరియు ప్రారంభోత్సవాల్లో ఆమె చురుగ్గా పాల్గొన్నారు. మొదటగా కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని నెలకు 360 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని, దీనివల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా అదనపు ఆదాయం లభిస్తుందని , పర్యావరణ పరిరక్షణ సాధించవచ్చని తెలిపారు. అనంతరం ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు మరియు కేజీబీవీ ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన విద్యాశాఖ సమీక్షలో సమగ్ర శిక్ష అభియాన్‌లో జిల్లా ర్యాంకు తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని వెంటనే పెంచాలని సూచించారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులను గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, పిఎం శ్రీ పాఠశాలలు మరియు కేజీబీవీలలో మరుగుదొడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల వివరాలను యూడైస్ పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన బాధితులకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు, ప్రజలకు పిలుపునిచ్చారు (ఈ సందర్భంగా వైద్య కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు). చివరగా, జనకాపూర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి 3 నుండి 6 ఏళ్ల చిన్నారులకు 'తొలిముద్ద' అల్పాహార పంపిణీ (ఉప్మా, కిచిడీ) ని ప్రారంభించడంతో పాటు, రైతువేదికలో పోషణ మాసంలో భాగంగా నిర్వహించిన గర్భిణుల 'శ్రీమంతం' వేడుకల్లో పాల్గొని మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పథకాలను, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ విస్తృత కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు, వైద్యులు, విద్యాశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా: ప్రభుత్వ విద్యాసంస్థల్లో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన బదుల్లో అదనపు తరగతు గదుల నిర్మాణం, తాగునీటి వసతి కల్పన, మరుగుదొడ్లు, డ్రైనేజీ, నిర్మాణం మరమ్మత్తులు, ఇతర నిర్మాణ, మరమ్మత్తుల పనులు చేపట్టాలన్నారు. ఆయా పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులన్నీ నాణ్యవంతంగా చేపట్టడంతో పాటు, వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఈడబ్ల్యుఐడిసి డిప్యూటీ ఈఈ గంగాధర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగేలా లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించాలని కాచవారిగూడెం గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యుడు జనిగెల నర్సింహారావు, 5వ వార్డు సభ్యుడు తగుల్ల నర్సింహారావు, 7వ వార్డు సభ్యురాలు బరిగెల కల్యాణి,8వ వార్డు సభ్యుడు జాట్ల వెంకటేశ్వర్లు గ్రామ పంచా యతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.నిజమైన నిరుపేదలు,సొంత ఇల్లు,భూమి, స్థిరచరాస్తులు లేని అర్హుల పేర్లను ఎల్ 3 జాబితాలో,అర్హత లేని ఇతరుల పేర్లను ఎల్ 1 జాబితాలో చేర్చినట్లు వార్డు సభ్యులు వినతిలో పేర్కొన్నారు.దీంతో నిజంగా ఇల్లు అవసరమైన పేదలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు.గ్రామంలో సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి,వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం కల్పించాలని కోరారు.లబ్ధిదారుల ఇళ్ల పరిస్థితి,భూములు,ఆస్తులు, కుటుంబ ఆర్థిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఆధారంగానే తుది జాబితా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే రూపొందించిన జాబితాను మరోసారి సమగ్రంగా పరిశీలించి,అనర్హుల పేర్లు ఉంటే తొలగించి అర్హులైన పేదలకు అవకాశం కల్పించాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో చోటు దక్కని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించి నిజమైన పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చెయ్యాలి

*** చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్**



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి: ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు,పురోగతిపై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలు,ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథక ప్రయోజనం అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరగకుండా, నిరుపేదలకే ఇళ్లు దక్కేలా చూడాలని అధికారులను ఆదేశించారు.చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ,పట్టణ ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని,పనులు వేగవంతంగా పూర్తయ్యేలా మున్సిపల్ శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, మున్సిపల్ కమిషనర్ ఎం.వినోద్ కుమార్,గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట నుండి రంగారెడ్డి నగర్ మీదుగా గండి మైసమ్మ కు బస్సు సౌకర్యం కల్పించాలి

*** ఎంపీ ఈటెల రాజేందర్కు వినతి**



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: జగద్గిరిగుట్ట నుండి రంగారెడ్డి నగర్ మీదుగా గండి మైసమ్మ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పరిష వేణు గురువారం మల్కాజ్గిరి పార్లమెంట్సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసి బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జగద్గిరిగుట్ట నుండి గండి మైసమ్మ వరకు వెళ్ళేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గండిమైసమ్మకు వెళ్ళేందుకు జగద్గిరిగుట్ట నుంచి సుమారు రెండు,మూడు బస్సులు మారవలసివస్తుందని, దీంతో సమయం వృదా అవడంతో పాటు సకాలంలో అనుకున్న గమ్యానికి చేరుకోలేకపోతున్నారన్నారు. జగద్గిరిగుట్ట నుండి రంగారెడ్డి నగర్ మీదుగా గండి మైసమ్మ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే సమమానికి అనుకున్న గమ్యానికి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలొ నాయకులు శివకుమార్ ముదిరాజ్, గోపాల్, లావణ్య చంద్రప్రకాష్ ముదిరాజ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చింతగూడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా ఆరే సత్యం



ప్రజాస్ఫూర్తి , జన్నారం:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామ మున్నూరు కాపు సంఘం ను గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఆరే సత్యం ను,ఉపాధ్యక్షులుగా బీర్పూర్ మల్లేష్ చీరనేని సురేష్,ప్రధాన కార్యదర్శి కందుల రాజు,కోశాధికారి ఆర్య లింగమూర్తి, అకౌంటెంట్ పురం శెట్టి సతీష్, కార్యదర్శి ఆరే శ్రీనివాస్,సహాయక కార్యదర్శి ఇమ్మడిశెట్టి సత్తన్న, స్పీకర్ ఆరే యుగేందర్,సోషల్ మీడియా కస్తూరి దుబ్బయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఆరసత్యం మాట్లాడుతూ తమ సంఘ అభివృద్ధి కొరకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

మంత్రి ఉత్తమ్ సహకారంతో గరిడేపల్లి బస్టాండుకు కోటి రూపాయలు కేటాయించాలి

*** లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు సందీప్ నాయక్**

గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న శిధిలావస్థలో చేరిన బస్టాండుకు హుజూర్నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో బస్టాండ్ మరమ్మత్తుల కోసం కోటి రూపాయలు నిధులు కేటాయించాలని లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న బస్టాండును తాత్కాలిక మరమ్మత్తులు చేసి బస్టాండ్ ప్రారంభించడం చాలా బాధాకరమైన విషయమని స్థానిక నాయకులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నూతన బస్టాండు నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు బస్టాండులో కనీస సౌకర్యాలు లేక ప్రయాణకులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కోటి రూపాయలు నిధులు కేటాయించి గరిడేపల్లి బస్టాండుకు నూతన పూర్వ వైభవం తీసుకురావాలని వారు కోరారు అదేవిధంగా బస్టాండ్లో మిర్యాలగూడ నుంచి వెళ్లే బస్సులు మాత్రమే బస్టాండ్ లోకి వెళ్తున్నాయని కోదాడ నుండి వెళ్లే బస్సులు కూడా బస్టాండ్ కి వెళ్లి ప్రయాణకులకు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవని బస్టాండులో అనేక రకాలైన సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు

వరి పంటలను సందర్శించిన ఏవో వాణి



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: వరి సాగు చేసే రైతులు మొగి పురుగు, కంకి నల్లి ఆశించడం పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని భగత్వీడు గ్రామంలో వరి పొలాలను ఏవో వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొగిపురుగు ఆశించడానికి అనుకూల పరిస్థితులని ఇటువంటి సమయంలో సరైన నివారణ మార్గాలు పాటించాలని సూచించారు.ఈ పురుగు ఆశించిన చిన్న మొక్కల్లో మధ్య కాడ ఎండిపోవడం ,పిలకలు వచ్చిన దశలో తెల్ల కంకులు ఏర్పడటం,కాండంలో పురుగు రంధ్రాలు, వ్యర్థాలు కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, పురుగు ఉధృతి తీవ్రంగా ఉంటే దిగుబడి తగ్గుతుందని సూచించారు. దీని నివారణకు పొలంలో కలుపు మొక్కలు, పంట అవశేషాలను తొలగించాలని, అధిక నత్రజని ఎరువుల వాడకాన్ని నివారించాలని తెలిపారు.పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం 400 గ్రాములు లేదా కొరాజెన్ 18.5శాతం ఎస్ సి, 60 మి.లీ లేదా కార్బోసల్ఫాన్ 25శాతం ఈ సి, 400 మీ.లీ లేదా ఫిప్రోనిల్ 5శాతం ఎస్ సి, 400 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయవచ్చని సూచించారు.అదే విధంగా వరిలో కంకి నల్లి కూడా గమనించడం జరిగిందని, ఈ కంకి నల్లి ఆశించినపుడు ఆకులపై పసుపు లేదా గోధుమ రంగు మార్పులు కనిపిస్తాయని, ఆకులలో పత్ర హరితం తగ్గి, తెల్లటి మచ్చలు ఏర్పడతాయని, కంకి బయటకు రావడంలో ఆటంకం కలుగుతుందని గింజలు సరిగా నిండక దిగుబడి తగ్గుతుందని తెలిపారు. దీని నివారణకు స్పైరోమెసిఫిన్ 22.9 శాతం ఎస్ సి,లీటరు నీటికి 1.0 గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వేదవ్యాస్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం-2026



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలోని స్థానిక టీటీడిసి భవనం లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 400 మంది వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డిఆర్డిఓ,అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వృద్ధుల అనుభవాలు సమాజానికి ఎంతో విలువైనవని, వారి పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు.అనంతరం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వృద్ధులతో ఆనందాన్ని పంచుకున్నారు. వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను శాలువాలతో సన్మానించి, వారికి గొడుగులను బహుమతులుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వృద్ధుల హక్కులు, ఆరోగ్యం, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు తమ జీవిత అనుభవాలను పంచుకుని, తమ కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల, ఐసీడిఎస్ అధికారులు,ఎస్ఈఆర్పి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు, డిపిఎం పోలేపొంగు. ఆంజనేయులు, ఎపీఎం వై.పద్మలత,సీసీ కె. వీరభద్రం,సీఓ వి. నవీన్, అడ్మిన్ అసిస్టెంట్ఎస్. పూర్ణిమ ,జిల్లా సమాఖ్య అధ్యక్షులు కుక్కల సంధ్య,కార్యదర్శి విజయ, కోశాధికారి సుమాంజలి జెడ్ఎస్ మేనేజర్ రత్నాకర్ , సీఓ నాగమణి,అటెండర్ టీ.మధు ,సీసీఎస్ వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు .వృద్ధుల పట్ల గౌరవం సమాజం యొక్క బాధ్యత అనే సందేశంతో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ప్రభుత్వ స్పందన—ప్రజల కృతజ్ఞతలు



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లి బస్టాండ్లో ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు మరమ్మత్తు పనులు ప్రారంభించడం అభినందనీయమని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు.గురువారం కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ను కలిసి బస్టాండ్లో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గత 26 ఏళ్లుగా బస్టాండ్ శిథిలావస్థలో ఉండటంతో తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయం,ప్రహరీ, సీసీ రోడ్డు, లైటింగ్, ఎంక్వయిరీ సిస్టం, సీసీ కెమెరాలు తదితర సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఎంఆర్పీఎస్, అఖిలపక్షం, జైభీమ్ కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం, రవాణాశాఖ,ఆర్అండ్బీ, పోలీస్, గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత సిబ్బందికి గరిడేపల్లి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రెండు వైపులా వెళ్లే బస్సులు బస్టాండ్లోకి వచ్చేలా మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైభీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ఎంఆర్పీఎస్ మండల కోశాధికారి ఆలంపల్లి శేఖర్, ఎంఎస్ఎఫ్ గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి పవన్, యూత్ సభ్యులు పాలరపు సాయి, నాగార్జున, మధు, నాగరాజు, వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల నిర్వహణ..

*** ఉదయం ఆరు కాకముందే బెల్ట్ షాపులు తెరుచుకుంటున్నాయ్.**

*** నిబంధనలు గాలికొదిలి.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: హుస్నాబాద్ పట్టణంలో బెల్ట్ షాపుల నిర్వహణ యథేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం విక్రయాలకు నిర్దేశించిన సమయాలను పట్టించుకోకుండా రాత్రి, పగలు తేడా లేకుండా విక్రయాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలను అమలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డు గాంధీ చౌరస్తా పరిసరాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటినా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని, ఉదయం 6 గంటలు కాకముందే విక్రయాలు ప్రారంభమవుతున్నాయని అంటున్నారు. దీంతో తెల్లవారు జామున నుంచే ఆ ప్రాంతంలో మద్యం కొనుగోలుదారుల రద్దీ కనిపిస్తోందని, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా..? నిర్వహిస్తే ఇంత తెల్లవారుజామున, అర్ధరాత్రి వరకు విక్రయాలు ఎలా కొనసాగుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ విక్రయాలపై ఫిర్యాదులు వస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. మద్యం అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మామూళ్ల ఆరోపణలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, బెల్ట్ షాపుల వెనుక ఎవరెవరి అండదండలు ఉన్నాయో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్నదానిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమ మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయా? నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం



ప్రజాస్ఫూర్తి , జన్నారం :మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తపాల్పూర్ లోని సాంఘిక సంక్షేమ వసతి గృహం లో గురువారం జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు విద్యార్థులకు వ్యక్తిగత పరి శుభ్రత ,ఆరోగ్య విద్య బోధించి ,వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఏఎన్ఎం మాధవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి, వసతి గృహ సంక్షేమ అధికారి గోపాల్, ఆశా కార్యకర్త లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు, బెల్ట్ అందజేత



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: గైగొల్లపల్లి శివారు ఉడతల గూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన బూట్లు, బెల్ట్, సాక్సులు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ అనూష సైదులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలకు హాజరై తమ ప్రతిభ పాఠవాలు నిరూపించుకొని ఉద్యోగం సంపాదిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి తమ సొంత ఖర్చులతో వారికి బూట్లు, బెల్టులు, సాక్సులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు రమాదేవి పుల్లయ్య, 9వ వార్డు సభ్యులు జిల్లా ఉమా హుస్సేన్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మక్కపల్లి పుల్లయ్య, తోడేటి వీరన్న, నవీన్, ఉపేందర్, వెంకన్న, లింగమల్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ కు ఎంపికైన 5 గురు ఇందన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



ప్రజాస్ఫూర్తి ,జన్నారం :ఇందిర ప్రియదర్శిని స్టేడియం ఆదిలాబాద్ లోజరిగిన (4 జిల్లాల)జోనల్ స్థాయి రెజ్లింగ్ పోటీల సెలెక్షన్స్ లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇంధన్ పల్లి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి కి ఎంపికై నట్లు మండల విద్యాధికారి బి రాజేందర్ తెలిపారు.అండర్ 17 విభాగం లో స్వామి పదవ తరగతి, దివ్య పదవ తరగతి , ప్రతిమ 9వ తరగతి, అండర్ 14 విభాగం లో పి. రిషిత 9వ తరగతి , అయాన్ 8వ తరగతి లు ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి కి ఎంపిక కాగా, 5గురు ద్వితీయ స్థానం, 3గురు విద్యార్థులు తృతీయ స్థానం లో నిలిచి మొత్తం 13 పథకాలు సాధించారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం తో విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిడి శివనూరి తిరుపతి. ఏ.ఏ.పి.సి చైర్మన్, గ్రామసర్పంచ్ , ఉపసర్పంచ్ , గ్రామస్తులు తదితరులంతా అభినందనలు తెలియజేశారు.

ఎన్హెచ్ఎంలో 33 పోస్టులు



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్హెచ్ఎం) కింద జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న 33 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ సి.హెచ్. మధుసూదన్ తెలిపారు.ఎంఎల్హెచ్పీ-12, స్టాఫ్నర్స్-9, ల్యాబ్ టెక్నీషియన్-4, సెకండ్ ఏఎన్ఎం-3తో పాటు పీడియాట్రిషియన్, జనరల్ ఫిజీషియన్, ఎస్టీఎల్ఎస్, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్/స్పెషలిస్ట్ ఎడ్యుకేటర్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.అర్హులు అక్టోబర్ 3 నుంచి 13వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులను ఎఫ్25 బ్లాక్, ఐడీఓసీ, భూపాలపల్లిలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు, అర్హతలు, మార్గదర్శకాలు, నిబంధనలను జిల్లా అధికారిక వెబ్సైట్లో పొందుపరిచినట్లు తెలిపారు.

పోటీ పరీక్షల అభ్యర్థులకు సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చేయూత



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ ఉద్యో గాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న నిరుద్యోగ అభ్యర్థులకు సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ చేయూతనం దిస్తోంది. జనగామ జిల్లా కేంద్రంలో నెల రోజులుగా కానిస్టేబుల్, ఎస్సై పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచితం గా థియరీ, ఫిజికల్ టెస్ట్ కోచింగ్ తోపా టు స్టడీ మెటీరియల్‌ను అందిస్తోంది. ఫౌండేషన్ చైర్మన్ యాసారపు కరుణాక ర్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ సిద్ధిపే ట జిల్లా అధ్యక్షుడు, రాచకొండ ఫౌండే షన్ వ్యవస్థాపకుడు రాచకొండ ప్రశాంత్ సహకారంతో 30 మంది అభ్యర్థులకు రూ.2.25 లక్షల విలువైన స్టడీ మెటీరి యల్‌ను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న యువతకు అండగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు.

ఈ నెల 4న శంషాబాద్‌లో ఓబీసీ కులగణన సాధన సభను విజయవంతం చేయండి

*** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇబ్రహీం పిలుపు**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌తో టీపీసీసీ-ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన శంషాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇబ్రహీం తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో ఈ సభ జరగనుందని పేర్కొన్నారు. జాతీయ జనగణనలో ఓబీసీ కులగణన సాధన కోసం నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు, ఎన్ఎస్‌యూఐ, కిసాన్ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎండీ ఇబ్రహీం కోరారు. బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భారీ గుంతతో ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి



తరిగొప్పుల/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని తరిగొప్పుల మండలం మరి యాపూర్-నర్సాపూర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారి ప్రమాదకరంగా మా రింది. రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతకు ఇటీవల కురిసిన వర్షాల తో మ రింత పెద్దదై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుం తలో పడి వాహనాలు బోల్తా పడే ప్రమా దం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత కనిపించక పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రహదారి పరిస్థితిపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం తో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చి రహదారికి మరమ్మ తులు చేపట్టి ప్రమాదాలను నివారించా లని గ్రామస్తులు, వాహనదారులు కోరు తున్నారు.

వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

*** వృద్ధులు సమాజానికి విలువైన మార్గదర్శకులు.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : వృద్ధులను కు టుంబ బాధ్యతగా మాత్రమే కాకుండా సమాజానికి విలువైన మార్గదర్శకులు గా గుర్తించి గౌరవించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సం దర్భంగా గురువారం సమీకృత కలెక్టరే ట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృ ద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వ హించారు. అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, వృద్ధులతో కేక్ కట్ చేసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రు లను కంటికి రెప్పలా చూసుకోవడం పి ల్లల నైతిక బాధ్యత అన్నారు. బాధ్యత విస్మరించిన సందర్భంలో తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ-సంక్షేమ చట్టం - 2007 ప్రకారం నిర్వహణ భృతి పొందడం తో పాటు, బదలాయించిన ఆస్తులను రద్దు చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. ప్రభుత్వం పింఛన్ల ద్వారా వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని, సమస్యల పరిష్కారానికి 14567 టోల్ ఫ్రీ నంబర్ను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ మాట్లాడుతూ ప్రణామ్ కేంద్రాలు, అటల్ వాయు అభ్యుదయ యోజన డే కేర్ సెంటర్లు, 70 ఏళ్లు పై బడిన వారికి ఉచిత వైద్య సేవలు అం దించే పథకాల గురించి వివరించారు. కా ర్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, డీఎంహె చ్ఓ వాణిశ్రీ,ఆర్టీసీ డీఎం ఉష, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మమత,అధికా రులు,వివిధ మండలాల నుంచి వచ్చిన వృద్ధులు పాల్గొన్నారు.

కీతవారిగూడెంలో వరి పురుగుల నియంత్రణపై అవగాహన



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి: గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం లో భాగంగా కీతవారిగూడెం గ్రామంలో వరి పంటలో పురుగుల నియంత్రణపై ప్రదర్శనా కార్యక్రమం నిర్వహించారు. ఏలూరులోని సెయింట్ థెరిస్సా కళాశాలకు చెందిన బి.ఎస్సీ. అగ్రికల్చర్ విద్యార్థినులు, గడ్డిపల్లి శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి పంటలో కాండం తొలిచే పురుగు, ఆకుముడత పురుగు నియంత్రణకు మాత్రల రూపంలోని పురుగుమందు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఎకరానికి సుమారు 500 మాత్రలు, వరి నాటిన 15-25 రోజుల సమయంలో వినియోగించాలని, మాత్రలను పొలంలో సమానంగా వేయాలని సూచించారు.కాండం తొలిచే పురుగు వల్ల గుండె ఎండిపోవడం, తెల్లటి కంకులు ఏర్పడటం, ఆకుముడత పురుగు వల్ల ఆకులు ముడుచుకుని పచ్చని భాగాన్ని తినడం వంటి లక్షణాలను రైతులకు వివరించారు. మాత్రలను వినియోగించిన తరువాత 5-7 రోజుల పాటు పొలంలో నీరు నిల్వ ఉండేలా చూడాలని, పంట కోతకు ముందు 47 రోజుల వ్యవధిని పాటించాలని తెలిపారు. పురుగుమందు ప్యాకెట్‌పై ఉన్న సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ, రక్షణ పరికరాలను ఉపయోగించాలని, పిల్లలు మరియు పశువులకు అందకుండా సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వై. మనీషా, పి. హేమలత, ఆర్. మోనికా, ఎం. నవ్యశ్రీ,వై. సౌమ్య, ఐ.సత్యజ్యోతి పాల్గొని రైతులకు పురుగుల గుర్తింపు, మాత్రల వినియోగం, సమగ్ర పురుగు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. రైతులు ఎల్లావుల రామలింగయ్య, దవిడపోయినా గురుస్వామి, ఎల్లావుల గోపాల్రావు, ఎల్లావుల చంద్రమ్మ, గూడేపు శ్రీనివాస్, బడేటి లింగయ్య, దాసరి సైదులు, గుండు మట్టయ్య, బత్సలకూరి వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన పీఆర్టియు టీస్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి: వనపర్తి జిల్లా, శ్రీరంగాపురం.:పీఆర్టీయు టీఎస్ శ్రీరంగాపురం మండల అధ్యక్షులుగా వసంతపురం రాజు,ప్రధానకార్యదర్శిగా నాయిని విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మోరెడ్డి బొద్దారెడ్డి, ప్రధాన కార్యదర్శి సూర్యచంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు రవీందర్ గౌడ్, మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శి నివేదిక ఆవిష్కరించిన అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం స్వీకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు.తదనంతరం ప్రస్తుత కమిటీని రద్దయినట్లు జిల్లా శాఖ ప్రకటించి 202628 సంవత్సరాల నూతన కమిటీకి ఎన్నికల అధికారులుగా రవీందర్ గౌడ్, ప్రసాద్ను ప్రకటించింది. ఎన్నికల అధికారులు నామినేషన్ పత్రాలను పంపిణీ చేసి నూతన కమిటీకి అభ్యర్థులను ఆహ్వానించారు.మండల ఉపాధ్యాయుల ఏకగ్రీవ ఆమోదంతో అధ్యక్షులుగా వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శిగా సంధ్యపోగు సుధాకర్ నామినేషన్ దాఖలు చేశారు. నిర్ణీత సమయం ముగిసిన తర్వాత వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించి, ఎన్నికల ధృవీకరణ పత్రాలను అందించి, వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల బాధ్యులు, సీనియర్ సభ్యులు, ప్రాథమిక కార్యకర్తలు మండల ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. పూర్తిస్థాయి మండల కమిటీని త్వరలో ప్రకటించనున్నట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే సంతానంపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులను వేధించడం, వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడితే వయోవృద్ధుల సంక్షేమ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. పిల్లల పేరిట బదిలీ చేసిన ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేరుపైకి మార్చే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. అర్హులైన వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ ఐడీ కార్డులు, నిబంధనల మేరకు రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. హనుమాన్ నగర్‌లో డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసి ఆటలు, భోజనం, టీ వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని, శాశ్వత డే కేర్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం ద్వారా వారికి చట్టపరమైన రక్షణ కల్పించిందని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రుల పోషణ బాధ్యతను విస్మరిస్తే ఆర్డీఓ కోర్టు ద్వారా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించి పలు సేవా, అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వయోవృద్ధుల అనుభవం, సలహాలు సమాజాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రా కొమురయ్య, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, డీఆర్డీఓ బాలకృష్ణ, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి

*** నల్లగొండలో వామపక్ష పార్టీల నల్లజెండాలతో నిరసన**

ప్రజాస్ఫూర్తి ,నల్లగొండ :ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి లు మాట్లాడుతూ.. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకు ఎన్నికల కమిషనర్ పనిచేస్తున్నారనే ఆరోపణలు రాజకీయ వర్గాల నుంచి వస్తున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.ఎన్నికల సంఘంలోని ఇతర సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని సత్యం ఆరోపించారు. అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తొలగించిన అర్హులైన ఓట్లను పునరుద్ధరించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసి పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పొన్నాల గోపాల్ రెడ్డి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇందూర్ సాగర్ రాయ్ కృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హశం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రావణ్ కుమార్, టీజేఎస్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు సిపిఐ సిపిఎం టీజేఎస్ సిపిఐ ఎంఎల్ పార్టీల నాయకులు ఎండి సలీం దండెంపల్లి సత్తయ్య, కొండా అనురాధ నలపరాజు సైదులు, తుమ్మల పద్మ పబ్బు వీరస్వామి టి వెంకటేశ్వర్లు బలుగూరి నరసింహ ఎన్ రామలింగం,కె ఎస్ రెడ్డి అవుట రవీందర్ గాదె నరసింహ సత్యనారాయణ బొల్లు రవీందర్ గంజి రాజేష్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

*** 10వ వార్డు సీఎస్‌కే ఫేజ్-2 హరిజనవాడ స్మశాన వాటికలో చెత్తాచెదారం తొలగింపు**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు సీఎస్‌కే ఫేజ్ 2 హరిజనవాడ స్మశాన వాటికలో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందితో తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్థానికుల ఇబ్బందులను గుర్తించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వెంటనే స్పందించి స్మశాన వాటికను శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకున్నారు.స్మశాన వాటికలు పరిశుభ్రంగా ఉండటం ఎంతో అవసరమని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. స్మశాన వాటికలు, ఇతర ప్రజా ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా మున్సిపల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్ పెంటయ్య, జమ్రుద్ ఖాన్, శ్రీశైలం గౌడ్, బీరప్ప, సాయి కుమార్, పాండు, నరసింహ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడతలో ఇంకా మిగిలి ఉన్న అర్హత గల ఇందిరమ్మ గృహ నిర్మాణాలలో సరైన లబ్ధిదారులను గుర్తించి, లబ్ధిదారుల దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలన్నారు. మొదటి విడతలో మంజూరై నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా సంబంధిత ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. రెండో విడతలో ఇంకా మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా వివరాలను అందించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలాల వారీగా అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా పూర్తి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాహసిల్దార్లు, హౌసింగ్ ఏ ఈ, డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కాగితాలపై కాదు.. ప్రతి రోడ్డులో, ప్రతి కూడలిలో కనిపించాలి

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:మెదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా పనులు ముందుకు తీసుకెళ్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.“మెదక్ ప్రజలు అభివృద్ధి అంటే ఏమిటో కళ్లారా చూడాలి. అభివృద్ధి కాగితాలపై ఉండకూడదు. అది రోడ్లపై కనిపించాలి, డ్రైనేజీ వ్యవస్థలో కనిపించాలి, ప్రధాన కూడళ్ల రూపంలో కనిపించాలి, మహనీయుల ఆలోచనలు, సేవలు, త్యాగాలు, స్ఫూర్తి ప్రజలకు మరియు భావితరాలకు గుర్తుండేలా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే మా ఆలోచన” అని తెలిపారు. మెదక్‌కు కొత్త రూపం తీసుకురావాలి. పట్టణంలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ అభివృద్ధి స్పష్టంగా కనిపించేలా చేయాలి. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మార్పు ఇప్పుడు ఒక్కొక్కటిగా ఆచరణలోకి వస్తోంది. ఈ అభివృద్ధి ప్రయాణం ఇక్కడితో ఆగదు.. మేదక్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే వరకు కొనసాగుతుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, తో పాటు మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ అధికారులు,వార్డు కౌన్సిలర్స్,కో ఆప్షన్ సభ్యులు,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు,టౌన్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ ఫాజిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లేడీ సూపర్ హీరోగా?

కథానాయికగా నయనతార నటిస్తోన్న ఐదు సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ సూపర్ హీరో కథతో ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమా చేయబోతుంది. డీమాంటే కాలనీ ఫ్రాంచైజ్ సినిమాలతో కోలీవుడ్ ప్రేక్షకులను భయపెట్టాడు అజయ్ జ్ఞానముత్తు. డీమాంటే కాలనీ 3 తర్వాత సూపర్ హీరో కథతో లేడీ ఓరియెంటెడ్ మూవీని రూపొందించే ప్రయత్నాల్లో జ్ఞానముత్తు ఉన్నారు. లేడీ సూపర్ హీరో కథతో రూపుదిద్దుకోనున్న ఈ సినిమాలో నయనతార కథానాయికగా కనిపించ బోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మైథాలజీ, హారర్ ఎలిమెంట్స్‌కు సూపర్ హీరో పాయింట్‌ను జోడించి సిద్ధం చేసిన కథ నచ్చడంతో నయన్ ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు.





రూమర్లకు చెక్

హీరోయిన్‌గా ఇప్పటి వరకు తెలుగుతో పాటు తమిళంలో సినిమాలు చేసిన భాగ్యశ్రీ బోర్సే తాజాగా మలయాళంలోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. అగ్ర నటుడు మోహన్‌లాల్‌తో ఓ సినిమాను అంగీకరించింది. ఆపరేషన్ గంగ పేరుతో రూపొందుతోన్న ఈ సినిమాను ఇటీవలే అఫీషియల్‌గా అనౌన్స్‌చేశారు. డేట్స్ ఇష్యూతో పాటు దర్శకనిర్మాతలతో ఏర్పడిన విభేదాలు కారణంగా ఈ సినిమా నుంచి భాగ్యశ్రీ తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మలయాళ డెబ్యూ మూవీ ఛాన్స్‌ను మిస్ చేసుకున్నట్లు సోషల్ మీడియాలో కామెంట్లు, పోస్ట్‌లు కనిపించాయి. ఈ రూమర్లకు ఓ ఫొటోతో చెక్ పెట్టింది భాగ్యశ్రీ బోర్సే. ఆపరేషన్ గంగ షూటింగ్ సెట్స్‌లో మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఓ ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. మీతో కలిసి సినిమా చేయడం ఆశీర్వాదంగా భావిస్తున్నాను. ఈ సినిమా సెట్స్‌లో మీ నుంచి ఎంతో నేర్చుకుంటున్నాను అంటూ ఈ పోస్ట్‌కు కామెంట్‌ను జోడించింది. ఈ ఫొటోతో మలయాళం డెబ్యూ మూవీ నుంచి తప్పుకుంటున్నట్లు వస్తోన్న రూమర్లకు భాగ్యశ్రీ బోర్సే చెక్ పెట్టింది.

షూటింగ్‌లో బిగ్‌బీ మోకాలికి గాయం

కౌన్ బనేగా కరోడ్‌పతి షో 18వ సీజన్ షూటింగ్‌లో కార్యక్రమ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ గాయపడ్డారు. తాజాగా జరిగిన షూటింగ్‌లో తాను జారి పడ్డానని స్వయంగా వెల్లడించారు. దీంతో తన మోకాలికి గాయమైందని చెప్పారు. దీంతో ఎప్పటిలా నిల్చొని కాకుండా ఈ సారి కూర్చొనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాధారణంగా ఆయన కేబీసీ ప్రారంభంలో స్టేజ్ మధ్యలో నిల్చొని కంటెస్టెంట్‌లకు ఆయన స్వాగతం పలుకుతారు. అయితే తన మోకాలికి గాయం కావడంతో నిలబడటానికి కొంత ఇబ్బంది ఎదురవుతున్నదని ప్రేక్షకులకు చెప్పారు. అయితే పోటీదారులను ఆహ్వానించడానికి తాను సీట్ వద్దే నిలబడతానని వెల్లడించారు. అభిమానులు ఎవరూ తన గాయం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దీంతో ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు.

ఓటీటీలోకి ది ఇండియా స్టోరీ

కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన ది ఇండియా స్టోరీ ఈ ఏడాది బాలీవుడ్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్స్‌లో ఒకటిగా నిలిచింది. 30 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ థియేటర్లలో కేవలం కోటి కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. తాజాగా ఈ బాలీవుడ్ మూవీ తెలుగులో రిలీజైంది. జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళ వెర్షన్లు స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చాయి. ఈ విషయాన్ని ఓటీటీ ప్లాట్‌ఫామ్ అఫీషియల్‌గా ప్రకటించింది. థియేటర్లలో కూడా ఈ సినిమాను హిందీతో పాటు తెలుగు, తమిళంలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. డబ్బింగ్ పనుల ఆలస్యం కావడంతో హిందీలో విడుదల చేసిన కొద్ది రోజుల గ్యాప్ తర్వాత దక్షిణాది భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. కానీ బాలీవుడ్‌లో ది ఇండియా స్టోరీ డిజాస్టర్‌గా నిలవడంతో తెలుగు, తమిళ వెర్షన్లను నేరుగా ఓటీటీలో విడుదల చేశారు.



రవితేజ సరసన ప్రియాంక మోహన్

ఇరుముడి సక్సెస్‌తో ఫుల్ జోష్‌లో ఉన్నారు రవితేజ. దాని తరువాత ఓ మల్టీస్టారర్‌తో పాటు మరో హారర్ మూవీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు రవితేజ. ఇందులో హారర్ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నారు. బ్రోచేవారెవరురా, సరిపోదా శనివారం, మెంటల్ మదిలో వంటి క్లాస్ సినిమాలను తెరకెక్కించిన వివేక్ ఆత్రేయ తన పంథాకు భిన్నంగా హారర్ జానర్‌లో ఫస్ట్ టైమ్ సినిమా చేయ బోతున్నారు. భిన్నమైన పాయింట్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు తులాభారం అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. తులాభారం సినిమాలో రవితేజ కు జోడీగా ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఓజీ తర్వాత తెలుగు సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చిన ఈ కోలీవుడ్ బ్యూటీ రవితేజ సినిమాతో మళ్లీ కమ్‌బ్యాక్ ఇవ్వబోతుంది.

ఎట్టకేలకు థియేటర్లలోకి గోట్

జబర్దస్త్ కమెడియన్ సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన గోట్ మూవీ అనేక వివాదాలు, అడ్డంకులను దాటుకొని ఎట్టకేలకు థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాను నవంబర్ 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కిన గోట్ మూవీలో సుడిగాలి సుధీర్ సరసన కోలీవుడ్ బ్యూటీ దివ్య భారతి హీరోయిన్‌గా నటిస్తోంది. వేదవ్యాస్ దర్శకత్వం వహిస్తున్నారు. గోట్ మూవీ షూటింగ్ నుంచే అనేక వివాదాలను ఎదుర్కొంది. డైరెక్టర్ తనతో అసభ్యంగా ప్రవర్తించారంటూ హీరోయిన్ దివ్యభారతి ఆరోపణలు చేసింది. నిర్మాతలతో ఏర్పడిన విభేదాలతో పాటు సినిమాలోని కొన్ని సీన్లు లీక్ కావడంతో డైరెక్టర్ నరేష్ కుప్పిలి గోట్ నుంచి తప్పుకున్నారు. ఈ లీకుల గొడవ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. చివరికి ఎట్టకేలకు థియేటర్లలోకి ఈ సినిమా రానుంది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.